# మీ మోకీళ్ళ నొప్పి మీ దినచర్యను బాధిస్తోందా?




మీ వైద్యులు మీరు మరలా కదలికను పొంది,
సాధారణ జీవితాన్ని గడపడానికి సహకరిస్తున్నారా?

అదనపు వివరాల కోసం చదవండి...



రోగికి అవగాహననిచ్చే
కరపత్రం

# కీళ్ళవాతం
# &
# మోకీళ్ళ
# బదలీకరణ
# శస్త్ర చికిత్స



కీళ్ళనొప్పులలో అతి ముఖ్య లక్షణమైన మోకీళ్ళనొప్పి మీ నడకను స్తంభింప చేసి, మీ దినచర్యను మార్చేస్తుంది.



ఇటీవలి మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స (TKR) మీ మోకాలిలో కదలికను ఎప్పటిలా తీసుకువచ్చి, మీరు మోకాలును వంచి మీ దినచర్యను ఎప్పటిలా కొనసాగించడానికి సహకరిస్తుంది.

ఈ కరపత్రం - మీరు కీళ్ళనొప్పి సమస్యను సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగకరమైన సమాచారాన్ని అందించి, మీకు బ్యాకల్-పప్పాస్ మోకీలు మార్పిడి శస్త్ర చికిత్స నేపథ్యాన్ని తెలుపుతూ, మీ మోకాలు మరలా ఎలా పూర్వంలా చురుకుగా పనిచేయడానికి సిద్ధమవుతుందో ఆ వివరాలు అందిస్తుంది.


మోకాలి నొప్పి



## కీళ్ళనొప్పి అంటే ఏమిటి?

ప్రపంచమంతటాగల కోట్లాది ప్రజలను బాధిస్తున్న 100 కన్నా అధిక రోగ కారణాలలో ఒకటి ఈ కీళ్ళనొప్పి. కానీ వీటిలో 50 ఏళ్ళకన్నా ఎక్కువ వయసుగల వారిలో కన్పించే కీళ్ళనొప్పే ఆస్టియోఆర్తిరిటిస్ (OA)

## ఆస్టియోఆర్తిరిటీస్ (కీళ్ళనొప్పి) అంటే ఏమిటి?



ఆస్టియోఆర్తిరిటిస్ అంటే మృదులాస్థి (కీళ్ళనడుమ దిండ్లవలె ఒత్తిడిని భరించేందుకు ఎముకల అంచులకు అమర్చబడివుంటాయి.) అరిగిపోవడం అని అర్థం. ఎముకలు ఒకదాని నొకటి రాచుకుని ఈ మృదులాస్థి లేదా కార్టిలేజ్ క్షయించిపోతుంది. దీని వలన ఆయాభాగాలలో కీళ్ళు బిగుసుకుంటాయి. ఈ ఆస్టియోఆర్తిరిటిస్ లిగమెంట్లు. (కీళ్ళలో రెండు ఎముకలను ఒకటిగా కలిపే టిష్యూలు). మెనిస్కస్ (మోకాలు కీలులోని చంద్రవంక ఆకారపు మృదులాస్థి), కండరాలకు హానికలుగ చేస్తుంది. కాలంగడిచేకొద్దీ ఆస్టియో ఆర్తిరిటిస్, మోకాలును మార్పిడిచేసే పరిస్థితిని తీసుకువస్తుంది.

## సాధారణంగా ఆస్టియోఆర్తిరిటిస్ ఏ కీళ్ళను బాధిస్తుంది?

ముఖ్యంగా ఈ ఆస్టియోఆర్తిరిటిస్ కీళ్ళలో ప్రారంభమవుతుంది. అది కనీసంగా నడుమునూ, భుజాలనూ బాధిస్తుంది. ఆస్టియో ఆర్తిరిటీస్ అరుదుగా ఇతర కీళ్లనూ బాధిస్తుంది. దీని ఫలితంగా గాయాలు, అసాధారణ శారీరక ఒత్తిడి.

# మోకాళ్ళ ఆస్టియోఆర్తిరిటిస్

## మోకాళ్ళ ఆస్టియోఆర్తిరిటిస్ సంకేతాలు, లక్షణాలు ఏమిటి?



సాధారణంగా ఆస్టియో ఆర్తిరిటీస్ వలన బాధించబడే కీళ్లు ఉదయం పూట బిగదీసుకుని, నొప్పిపుడతాయి. లేదా వాటికి

తీవ్రంగా ఒత్తిడి కలిగినప్పుడు, వాటిని అసలు ఉపయోగించకుండా వుంచినా, అవి వాచినా కూడా బిగుసుకుంటాయి. అప్పుడు ఆర్థ్రిటీస్ వలన మోకాళ్ళలో ఒకలాంటి వెచ్చని అనుభూతి కలుగుతుంది. అప్పుడు రోగి నడుస్తున్నప్పుడు, మెట్లు ఎక్కుతున్నప్పుడు, కుర్చీలో, కారులో కూర్చునేప్పుడు నొప్పిపుడుతుంది.

## మీ వయస్సుకూ, ఆస్టియో ఆర్థ్రిటీస్‌కు సంబంధం ఉందా?

ఉండవచ్చు, అయితే కచ్చితంగా ఉండాలని లేదు. వాస్తవంగా రెండు రకాల ఆస్టియోఆర్థ్రిటీస్ - ప్రైమరీ, సెకండరీలు - ఉన్నాయి. సాధారణంగా ప్రైమరీ ఆస్టియోఆర్థ్రిటీస్ 50 ఏళ్ళకు పైబడినవారికి, ఎముకలు అరిగినందువలనవస్తుంది. సెకండరీ ఆస్టియోఆర్థ్రిటీస్ చిన్నవయసులో అంటే గాయాలు లేదా ఊబకాయం వలన 10 సంవత్సరాలకు ముందే రావచ్చు.

## ఆస్టియోఆర్థ్రిటీస్ మీ జీవన విధానాన్నిఎలా బాధిస్తుంది?



ఆర్థ్రిటీస్ మోకాళ్ళలో ఏర్పడేనొప్పి, లేదా బిగదీసుకోవడం, మీ దినచర్యలైన నడక, మెట్లెక్కడం, మామూలు పనులు చేయడం, ఆటలాడడం, సులభంగా చేయవలసిన పనులు కూడా చేయనీకుండా బాధిస్తుంది. అందువల్లనే ఈ స్థితిని గురించి, అది మనలనెలా బాధిస్తుంది, అదివున్నా ఎలా జీవించాలి లాంటి వాటి గురించి తెలుసుకోవాలి. ఈ విధానాన్ని స్టైల్‌మేనేజ్‌మెంట్ అంటారు.



## మోకాళ్ల ఆస్టియోఆర్థ్రిటిస్‌కు చికిత్సా విధానాలు.


మోకాళ్ల ఆస్టియోఆర్థ్రిటిస్‌కు ప్రాథమిక చికిత్స - నొప్పిని తగ్గించి, కదలికను తీసుకురావడం. ఈ విధానంలో చేసే ప్రాథమిక చికిత్స - శరీరం బరువును తగ్గించడం, వ్యాయామం, నొప్పిని తగ్గించే ఔషధ సేవన, ఫిజియో థెరపీ, వీటిని చేసినా మీకు కష్టంగా అనిపిస్తే అప్పుడు వైద్యులు మీకు మోకీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సను (TKR) సిఫారస్సు చేస్తారు. అదే టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ.

# టోటల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ (TKR) అంటే ఏమిటి?

దీనిని టోటల్ నీ రీప్లేస్‌మెంట్ ఆర్థ్రోప్లాస్టీ (TKA) అని కూడా అంటారు. ఇందులో అరిగిన భాగాలను కృత్రిమ మోకాలు జాయింట్లతో మార్చి సాధారణ మోకాళ్లలా నడిచేందుకు సాధ్యమయేలా చేస్తారు.

## మోకీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స ఎవరికి?

మోకీళ్ళ ఆస్టియోఆర్థ్రరిటీస్ సమస్యతో బాధపడే రోగులకు సాధారణంగ ఈ శస్త్రచికిత్స జరుగుతుంది. ఈ రోగులు బాధను తట్టుకోలేక పోతే, అంగాలు వికృతంగా అయితే, రోగుల దినచర్య తీవ్రంగా బాధించబడితే ఈ శస్త్రచికిత్సవారికి తప్పని సరి అవుతుంది.



సాధారణ మోకాలు　　దెబ్బతిన్న మోకాలు

## ఈ మోకీళ్ళ మార్పిడి శస్త్ర చికిత్స వలన కలిగే ప్రయోజనాలేమిటి?

ఈ శస్త్ర చికిత్సవలన తొలిప్రయోజనం నొప్పి నుండి ఉపశమనం. ఇది అంగాల వికృతరూపాన్ని తొలగించి, కీళ్లు స్థిరంగా వుండేలా చేసి కదలిక అనుకూలంగా ఉండేలా చేస్తుంది.

శస్త్రచికిత్స విజయవంతమైన తరువాత మోకాలు వంగడం అనేది ఎముకలు, వాటి అమరిక, ఊబకాయంలో లిగమెంట్ల దృఢత్వంపై ఆధారపడివుంటుంది. అంతే కాదు ఇది ప్రయోగించిన శస్త్ర చికిత్సా విధానం, ఫిజియోథెరపీ పై కూడా ఆధారపడుతుంది.

## దినచర్యలో మనం ఎలాంటి అభివృద్ధిని నిరీక్షించాలి?

మోకాలు మార్పిడి శస్త్రచికిత్స జరిగిన తరువాత ఎక్కువమంది రోగులు తమ దినసరి కార్యక్రమాలను ఎప్పటిలాగే కొనసాగించవచ్చు. ఎక్కువ మంది ఊతకర్ర సాయంలేకుండానే నడవగలిగినా, మరీ వృద్ధులు ఆధారంకోసం వాటిని వాడుకోవచ్చు రోగులు మెట్లెక్కడం, కుర్చీలలో కూర్చోవడం లాంటి పనులు స్వయంగా చేయవచ్చు.

## శస్త్ర చికిత్స తరువాత రోగులు ఎన్ని రోజులు ఆస్పత్రిలో ఉండాలి?

సాధారణంగా రోగులు మోకీళ్ళ మార్పిడి తరువాత 3 నుండి 5 రోజులు ఆస్పత్రిలో ఉండాల్సివస్తుంది.

## అధిక రక్తం కోసం ఏర్పాట్లు చేసుకోవాలా?

సాధారణంగా మోకీల మార్పిడి చికిత్స తర్వాత కొత్తగా రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉండదు. అరుదైన శస్త్రచికిత్స విషయంలో అధికంగా రక్తం కావాల్సి వస్తే దానిని వైద్యులు ముందుగానే చెపితే, ఆస్పత్రి సిబ్బంది అందుకు తగిన ఏర్పాట్లు చేస్తారు.

## శస్త్ర చికిత్స తరువాత రోగి ఎంతకాలం ఫిజియోథెరపీని కొనసాగించాలి?

శస్త్ర చికిత్స తరువాత రోగి కనీసం 10 రోజుల పాటు పునరావాస కేంద్రంలో లేదా ఇంట్లో ఫిజియోథెరపి పొందాలి. తరువాత ఫిజియోథెరపి మీకు ఔట్‌పేషంట్‌గా ఒకటి రెండు నెలలు ఫిజియోథెరపి పొందాలని సూచించవచ్చు.

## ఒక రోగి పూర్తిగా కోలుకోవడానికి ఎంత కాలం పడుతుంది?

రోగి పూర్తిగా కోలుకోవడానికి 2 లేదా 3 నెలలు పడుతుంది. తరువాత వైద్యుల సలహాప్రకారం మీరు ఆటలు ఆడడం, సైకిల్ తొక్కడం, ఈత కొట్టడం, కారు పోనివ్వడం, లైంగిక చర్యలో పాల్గొనడం లాంటివి చేయవచ్చు.



సాధారణ మోకాలు



మార్చిన మోకాలు

## మోకీళ్ళ మార్పిడి చికిత్స తరువాత అనుసరించాల్సిన ముందు జాగ్రత్తలు ఏవి?

మోకీళ్ళ మార్పిడి తర్వాత ఎగరడం, ధుమకడం, పరుగెత్తడం వంటివి మానాలి. ఇలాంటి కార్యకలాపాలు కృత్రిమ మోకాలి పై ప్రభావం చూపి వాటి దీర్ఘకాల మన్నికకు ఆటంకమవుతాయి. రోగి వెస్టర్న్ మరుగుదొడ్లను వాడడం ఉత్తమం. దినసరి కార్యకలాపాలలో అనుసరించాల్సిన సూచనలు, పద్ధతుల గురించి మీ ఫిజియోథెరపిస్ట్‌ను అడిగి తెలుసుకోండి.

## ఈ కొత్త మోకీళ్లు ఎంతకాలం ఉంటుంది?

ఈ కాలపు మోకీళ్లు 25 సంవత్సరాలు, అంతకన్నా ఎక్కువ కాలం మన్నుతాయి. అయినా వాటి మన్నిక ఎముకల నాణ్యత, శరీర బరువు, శస్త్ర చికిత్స తరువాత రోగి అనుసరించే జీవన విధానం పై ఆధారపడి వుంటుంది.

# ఆల్టియస్™
# బ్యూకల్-పప్పాస్™

**మొబైల్ బేరింగ్ నీ రీప్లేస్‌మెంట్ విధానం**

దీనినే **3వ జనరేషన్ న్యూ జర్సీ నీ** అని కూడా అంటారు



ఈ విధానాన్ని కలసికట్టుగా అభివృద్ధి చేసినవారు

**డా|| ఫెడెరిక్ ఎఫ్. బ్యూకల్**

జాయింట్ రీప్లేస్‌మెంట్ రంగంలో
అత్యాధునిక ఎముకల వైద్యులు,
పరిశోధకులు మరియు డెవలపర్


&

**డా|| మైఖేల్ జె. పప్పాస్**

మెకానికల్ ఇంజనీరింగ్‌లో
ప్రొఫెసర్, ఆధునిక డిజైన్‌లో
అంతర్జాతీయ ప్రసిద్ధిపొందిన నిపుణులు

న్యూ జర్సీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ





ఆల్టియస్™

# బ్యాకల్-పప్పాస్™

**మొబైల్ బేరింగ్ నీ రీప్లేస్‌మెంట్ విధానం**

3వ జనరేషన్ న్యూ జర్మ్ నీ

## హై ఫ్లెక్స్ డిజైన్

- అత్యధిక కదలిక 162° వరకూ

## అతి తక్కువ ప్రమాణానికి ఎముక కత్తిరింపు

- అసలైన సహజ ఎముకలను రక్షించుకుంటుంది

## టిబియల్ స్టాపర్ పిన్

- డిస్ లొకేషన్ లేదు
- డిస్ లొకేషన్ కోసం రివిషన్ శస్త్ర చికిత్సకు అరుదైన అవకాశం

## సూక్ష్మమైన ఏకరూపత & ఎంగేజ్‌మెంట్


- అత్యధిక స్థిరత్వం

## లోకాంటాక్ట్ ఒత్తిడి

- అత్యధిక మన్నిక

## మొబైల్ బేరింగ్

- యువకులు & వృద్ధులైన రోగులకు అత్యధిక, చురుకైన జీవన సౌకర్యం
- పద్మాసనం వేసుకోవచ్చు



ఆల్టియస్™
**బ్యూకల్-పప్పాస్™**
రెగ్యులర్



ఆల్టియస్™
**బ్యూకల్-పప్పాస్™**
గోల్డ్

సమర్పించినవారు

ఎడ్యుకేషన్ సెల్
**బ్యూకల్-పప్పాస్™**

TTK హెల్త్‌కేర్ లిమిటెడ్, ఆర్థో డివిషన్
శ్రేష్ఠ పినాకల్, నెం. 39, ఆలివర్ రోడ్డు, మైలాపూర్, చెన్నై - 600 004. ఫోన్: 044-24980532 / 24990343

rhfactor.co.in

అదనపు సమాచారం కోసం దయచేసి మా వెబ్‌సైట్ **www.buechelpappas.com**